పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక రెవిన్యూభవన్‌లో ట్రెజరీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం వార్షిక సమావేశం ఇన్‌ఛార్జి అధ్యక్షుడు సైదులు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షనర్లు ఈ నెల చివరి వరకు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. కమ్యుటేషన్ పీరియడ్ 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ కార్డుతో నగదు లేకుండా వైద్యం చేయాలని, పెన్షనర్లకు ఇన్‌కంటాక్స్ పూర్తిగా మినహాయించాలని, వీలైనంత త్వరగా ఈకేవైసీ చేయాలని కోరారు. జేఏసీ చేపట్టిన అన్ని కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని పెన్షనర్లకు తెలియజేశారు. విజయవాడ తూర్పు ట్రెజరీ ఏటీవో సుబ్రహ్మణ్యం, ట్రెవా రాష్ట్ర సహ అధ్యక్షులు కె.ముత్యాలరావు, రిటైర్డ్ ఏటీవో పి.కోటేశ్వరరావు, ట్రెవా కార్యదర్శి పి.నాగరాజు, జాతీయ షిప్పింగ్ కార్పోరేషన్ డైరక్టర్ బి.మల్లికార్జునరావు, జిల్లా ఎన్జీవో కార్యదర్శి సతీష్, కార్యనిర్వాహక కార్యదర్శి మూర్తి, జిల్లా రెవిన్యూ సంఘ అధ్యక్షులు కిరణ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా 75యేళ్లు నిండిన పెన్షనర్లను సత్కరించారు.

చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కలెక్టరేట్‌లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి వారి సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రజలు కలెక్టరేట్‌కు వస్తుంటారని, వేసవి తాపాన్ని దృష్టిలో వుంచుకొని వారి దాహార్తిని తీర్చేందుకు జిల్లా యంత్రాంగం ద్వారా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని జిల్లా రెవిన్యూ అధికారిని ఆదేశించారు.

యాదవ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలోని తొమ్మిదవ వార్డులో సోమవారం పొన్నూరు-నిడుబ్రోలు యాదవ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. యాదవ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా పొన్నూరు పట్టణ వైఎస్ఆర్ పార్టీ బీసీ నాయకుడు కొల్లేరు శ్రీనివాసరావు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పెరుగు నరసింహారావు, కార్యదర్శిగా మట్టే శేషబాబు, ఉప కార్యదర్శిగా గోరంట్ల వెంకటేశ్వరరావు, కోశాధికారిగా నక్క వంశీకృష్ణతో పాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన సంఘం అభివృద్ధిపై వివిధ అంశాలను చర్చించి తీర్మానాలు ఆమోదించారు. నూతన కమిటీ సభ్యులకు యాదవ సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని ఇన్నర్ రింగ్‌రోడ్‌లో ఉన్న 'అఖిల భారత పంచాయతీ పరిషత్' (న్యూఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు క్యాంప్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి, ఫాదర్ ఆఫ్ ది పంచాయతీ రాజ్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి బల్వంత్ రాయ్ మెహతా చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంస్థలకు 73వ రాజ్యాంగ సవరణల ప్రకారం 29 అంశాలను రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు, స్థానిక సంస్థలకు సంపూర్ణంగా బదిలీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 73, 74 రాజ్యాంగ సవరణలు జరిగి 30 సంవత్సరాలు పూర్తయినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 243జి 11వ షెడ్యూల్లో 29 అంశాలను గ్రామ పంచాయతీలకు బదిలీ చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఏవిధంగా సిద్ధిస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన ప్రశ్నించారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరిస్తాం...

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 12 అర్జీలు అందినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు. నివేశన స్థలం పట్టా, పొజిషన్ సర్టిఫికెట్, పంట కాలువ సమస్య, ప్రభుత్వ నివేషణ స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్, 12 సెంట్లు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇంటి సమస్య, అడంగల్ 1-బి తదితర సమస్యల పై ప్రజలు అర్జీలు అందించినట్లు తెలిపారు. అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో భవనం శేషమాంబ, డిప్యూటీ తాసిల్దార్ ఫణి కుమార్, ఆర్‌ఐ రామ కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, స్తంభాలగరువు, రామాల
దగ్గర, డోరు నెం.7-1-31రు కాపురస్తులు ఉ
పాటి కుటుంబరావు గారి కుమారుడు ఉప్పల
వెంకటరావు (సెల్ : 79933 21326) అను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.L080487 ఒరిజిన ది.18-04-2023న కలెక్టరేట్ నుండి చుట్టుగ సెంటర్‌కు ఆటోలో వెళ్లుచుండగా మార్గమధ్య పోగొట్టుకున్నాను. సదరు పాస్‌పోర్ట్ ఎవరి
దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగ

మంగళగిరిలో జరిగిన ప్రచారభేరి బహిరంగ సభ దృశ్యమాలిక

షేక్ పేర్షాన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

బహిరంగ సభలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, జంగాల అజయ్‌కుమార్

గేయాలు ఆలపిస్తున్న ప్రజా నాట్య మండలి కళాకారుల బృందం

మాట్లాడుతున్న చిన్ని తిరుపతయ్య, సీహెచ్ బాబురావు

బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం

దేశ రక్షణకే మోదీ ప్రభుత్వంపై పోరాటం : కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నరేంద్ర మోదీ ప్రభుత్వ వ్యతిరేక పోరాటం దేశ రక్షణకేనని సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి అన్నారు. సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార భేరి కార్యక్రమం సోమవారం స్థానిక ఏటి అగ్రహారంలోని బోరింగు పంపు సెంటర్లో ప్రారంభమై చుట్టుపక్కల ప్రాంతాలలో కర పత్రాలు పంచుతూ ప్రజల్ని కలుస్తూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలాద్రి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన అనంతరం ఈ విధమైన ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రజలపై పన్నుల భారాలు గతంలో ఎన్నడు లేవన్నారు. ఈ రాక్షస ప్రభుత్వంపై పోరాటం చేయడం అంటే దేశ రక్షణకై పోరాటం చేయడమేనని వారన్నారు. ప్రజలు తీవ్రమైన ఆర్థిక భారాలతో అల్లాడుతున్నారని, అధిక ధరల భారంతో, పన్నుల పెరుగుదలతో వారి జీవన విధానం అత్యంత దయనీయంగా తయారయిందన్నారు. మోదీ హయాంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం చరిత్రను సైతం వక్రీకరిస్తూ పిల్లల పాఠ్యాంశాలలో కూడా మత చాందసవాదాన్ని, మూఢనమ్మకాలను రుద్దుతుందని, యావత్ ప్రపంచం అంగీకరించిన డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాలనుంచి తొలగించడం అంటే మనువాదాన్ని పసిపిల్లల మెదళ్లలో చొప్పించడమేనని విమర్శించారు. సీపీఐ, సీపీఎం చేస్తున్న ప్రచార కార్యక్రమానికి రాబోయే రోజుల్లో చేసే ప్రజా పోరాటాలకు ప్రజలందరూ కూడా సహకరించి మద్దతు తెలపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నూతలపాటి చిన్న, ఆకిటీ అరుణ్ కుమార్, మంగ శ్రీనివాస్, జంగాల చైతన్య, రాంప్రసాద్, బి.వెంకటేశ్వర రెడ్డి, చిన్న, వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు ముత్యాలరావు, నికల్సన్, సురేష్, భాష తదితరులు పాల్గొన్నారు.

నగర బీఎస్ఎన్ఎల్ బిజినెస్ ఏరియా జీఎంను బదిలీ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు: ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఎస్ఎన్ఎల్ గుంటూరు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్‌ను తక్షణమే బదిలీ చేయాలని పలువురు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. చంద్రమౌళి నగర్ లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏయూఏబి (ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బీఎస్ఎన్ఎల్) ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఉద్యోగులు రిలే నిరహారదీక్షలు ప్రారంభించారు. మొదటి రోజు దీక్షలను ఎస్ఎన్ఈఏ సర్కిల్ సెక్రటరీ ఉమామహేశ్వర రావు, ఏఐజిఈటిఓఏ సర్కిల్ సెక్రటరీ వేణుగోపాల్ రావు, ఎస్ఈడబ్ల్యుఏ సర్కిల్ సెక్రటరీ ప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎం అనుసరిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలపై గత కొన్ని రోజులుగా వివిధ రూపాలలో ఉద్యమం చేస్తున్నారని గుర్తుచేశారు. నేటికి మార్పు రాకపోవడంతో రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. గుంటూరు బిజినెస్ ఏరియా జీఎంగా ఎస్.శ్రీధర్ బాధ్యతలు తీసుకున్న 3 నెలల కాలంలో 200 మంది ఉద్యోగులు, సిబ్బందిని ముఖ్యంగా దివ్యాంగులను సైతం నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేస్తున్నారని అన్నారు. భార్యాభర్తలు ఇరువురు ఒకే చోట పనిచేసే అవకాశం ఉన్నా వారిని బదిలీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ఉద్యోగుల ఆరోగ్యంపరంగా ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనబోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ పెన్షనర్స్ యూనియన్ నాయకులు జి.రత్తయ్య ప్రసంగించారు. మొదటిరోజు దీక్షలో 30 మంది కూర్చున్నారు. నగర ఎస్ఎన్ఈఏ సెక్రెటరీ సాంబశివరావు, ఏఐజిఈటి ఓఏ సెక్రెటరీ శివరాం ప్రకాష్, ఏఐబిఎస్ఎన్ఎల్ ఈఏ సెక్రెటరీ నరసింహ రావు, ఎన్ఎఫ్టిఈ జిల్లా సెక్రెటరీ నాగేశ్వర రావు, బిఎస్ఎన్ఎల్ ఈయూ జిల్లా సెక్రెటరీ సురేష్, ఎస్ఎన్ఈఏ ఏసిఎస్ పి.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

రోడ్డును ప్రారంభించిన అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగరపాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన భారత్‌పేట 8వ లైన్ రోడ్డును మేయర్ కావటి మనోహర్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరి, కార్పొరేటర్ బోడపాటి ఉషా కిశోర్ తదితరులతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. దశల వారీగా అభివృద్ధి చేసి గుంటూరు దశదిశ మార్చడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో తెలుగుదేశం నేతలు చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలని, సర్వత్రా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే వారు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ నగరాభివృద్ధిపై గత ప్రభుత్వం పూర్తిగా అశ్రద్ధ చేసినట్లు చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి గుంటూరు నగరం పూర్తిగా అధ్వాన్నంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడపాటి కిషోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మలపాటి మోజెస్, తుమ్మేటి శ్రీను, గనిక జాన్సీ, బోడపాటి కిరణ్, ఏటూరి సుధాకర్, విప్పర్ల రాఘవ, ఓలేటి అరవింద్, రవి, మెలికా రమేష్, ఆవులమంద ఆదిశేషులు, రాచకొండ శ్రీనివాసరావు, ఏటుకూరి సునీత తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఈ నెల 27వతేదిన గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం, గుళ్ళపల్లిలో తలపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుంటూరు జిల్లా టీడీపి అధ్యక్షులు తాడికొండ మాజీ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్ కార్యకర్తలను నాయకులను కోరారు. సోమవారం స్థానిక సాయిబాబా దేవాలయ కమ్యూనిటీ హాల్లో నాయకులతో కార్యక్రమంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నగర పార్టీ అధ్యక్షులు మరియు ఫిరంగిపురం మండల పరిశీలకులు దేగల ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షులు మండవ నర్సింహారావు, కొత్తపల్లి కోటేశ్వరావు, అప్పారావు, రాము, మస్తాన్‌వలి, సీతారామరాజు, రత్నరాజు, సతీష్, నాగరాజు, బాల జోజి తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని యువకుడి మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి సాయిబాబా గుడి సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం విజయవాడ ఇబ్రహీంపట్నంకు చెందిన తాడిబోయిన వెంకట్ నవీన్ (25) మంగళగిరి నిడమర్రు గ్రామంలో వారి తాతను చూసేందుకు బైక్ పై వెళ్తుండుగా తాడేపల్లి సాయి బాబా గుడి సమీపంలో గుర్తు తెలియని ఆటో ఢీకొని అక్కడకక్కడే మృతి చెందాడు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫిర్యాదులు గడువులోగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేష న్: ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదం~ుల‌పై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. కమిషనర్ తొలుత గతవారం స్పందన ఫిర్యాదుల పరిష్కారం, స్పందన పోర్టల్, ఈ.ఆర్.పి., వాట్స్ అప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదులపై అధికారులతో, సంబంధిత కార్యదర్శులతో సమీక్షించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 38 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, ఏడిహెచ్ రామారావు, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సిటి ప్లానర్లు, ఏసీపీలు, ఈఈలు, ఎస్.ఎస్‌లు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేసిన డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు నియోజకవర్గం 7వ డివిజన్ మునిసిపల్ ఉర్దూ స్కూల్‌లో పని చేస్తున్న ఆయాలు, అంగన్‌వాడీ టీచర్లకు రంజాన్ పండుగ సందర్భంగా గుంటూరు నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల సోమవారం చీరలు పంపిణి చేశారు. అనంతరం పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న భోజనం, రాగి జావా సమయానికి ఎలాంటి లోపం లేకుండా అందించాలని స్కూల్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మోదీకి బుద్ధి చెప్పకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ పతనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజలు ప్రధాన వ్యాపార రాజకీయ పార్టీల మత్తు నుంచి బయట పడి మోదీ వంటి కార్పొరేట్ రాజకీయ శక్తులకు బుద్ధి చెప్పకపోతే భారతదేశ ఆర్థిక వ్యవస్థ పతనమైపోతోందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో ఓన్జీసీ ప్రభుత్వ సంస్థ పేరును అదానీ ఓన్జీసీ సంస్థగా మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోదీకి మరోసారి అధికారం అప్పగిస్తే జాతీయ బ్యాంకులు దివాలా తీయటం ఖాయమని హెచ్చరించారు. వేలకోట్లు బ్యాంక్‌ల నుంచి అప్పులు తీసుకున్న కార్పొరేట్, ప్రైవేట్ ఆర్థిక నేరగాళ్ళ రుణాలను అధికారం ముసుగులో మోదీ సర్కార్ రుణమాఫీలు చేస్తూ ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తుందని, ఆర్థిక నష్టానికి కారణమవుతూ దేశానికి లక్షల కోట్లు అప్పు మిగిలిస్తూ పేదరికాన్ని పెంచి పోషిస్తున్నారని దుయ్యబట్టారు. మోదీ సర్కార్ పాలనలో ఓటరు ఓటుకు భద్రత నేడు ఉందా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మోదీ సర్కార్ ప్రభుత్వ వ్యవస్థలను తన కనుసైగలో శాసిస్తుందన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి నుండి ఫిర్యాదులను స్వీకరించి నిర్ణీత సమయం లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయన శర్మ, జిల్లా రెవిన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలితాతో కలిసి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 162 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసు, మున్సిపాలిటి, పంచాయతి రాజ్ శాఖలలో పిటిషన్లు పెండింగ్‌లో వుంటున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి హేతుబద్ధంగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డీఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహర నాథ్, యుగంధర్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, డిపిఓ కేశవ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్‌లకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపైన రాళ్లదాడితో పాటు ఎన్ఎస్జి కమాండోల చీఫ్ పైన దాడి చేసి అమాయక ప్రజలపైన కాల్పులకు ప్రేరేపించే కుట్ర చేసిన మంత్రి ఆదిమూలపు సురేష్ అతని అనుచరుల పైన దేశ ద్రోహ కేసు పెట్టాలని, దాడి సమయంలో విధులలో ఉన్న పోలీసులను డ్యూటీ నుండి బహిష్కరించాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ డిమాండ్ చేసారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో చంద్రబాబు కాన్వాయ్ పైన జరిపిన రాళ్లదాడి, శాంతి భద్రతలను విఘాతం కలిగించటాన్ని ఖండిస్తూ చంద్రబాబు, లోకేష్‌లకు కేంద్ర అదనపు బలగాలతో రక్షణ కలిపించాలని కోరుతూ, మంత్రి ఆదిమూలపు సురేష్‌ను బర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ సాయికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రపతి, గవర్నర్లకు భారీగాపోస్టు కార్డుల ద్వారా గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఉన్న పోస్ట్ ఆఫీసు నందు సందేశాలు పంపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, అర్బన్ ప్రధాన కార్యదర్శి సొపాటి రత్నం పంచమర్తి శేషు, మదమంచి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండలంలో వివిధ రకాల అభివృద్ధి పనుల్లో భాగంగా కూలీల జీవనోపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మండల కేంద్రమైన ఫిరంగిపురంలో జడ్పిటిసితోపాటు సర్పంచ్ మేడా బాబు, కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం వైస్ ఎంపిపి గుమ్మడి చంద్రం, ఎంపిడివో దాసరి అనురాధ, సర్పంచ్ దాసరి మెల్కియా మండలంలోని గొల్లపాలెం గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించారు. కూలీలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని ఎంపిడివో కోరారు. 2023-24 సంవత్సరానికి గాను మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో 36లక్షల 13వేల 77పని దినాలకు గాను రు.9కోట్ల 82లక్షల 94వేల 544 రూపాయలు ఖర్చుతో విలువగల వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎన్.ఆర్.ఇ.జియస్.ఎ.ఇ ప్రభాకర్ చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఉపాధి పనులు ఇదే రోజు ప్రారంభమైనట్లు ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన ఎస్ఆర్ఎం కల్చరల్ ఫెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈ నెల 22న ప్రారంభమైన 'జాతీయ స్థాయి సాంస్కృతిక కళా ఉత్సవం' (కల్చరల్ ఫెస్ట్) సోమవారం ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన సంగీత, నృత్య, కళా వేడుకల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. 22న ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ వైసాఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా, ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి. నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమక్కుమార్లు జ్యోతి ప్రజ్వలన చేసి కల్చరల్ ఫెస్ట్ను ప్రారంభించారు. వేడుకల నిర్వహణకు సూచనగా ఎయిర్ బెలూన్లను గాలిలోకి ఎగుర వేశారు. అనంతరం విద్యార్థులకు సింగింగ్, డ్యాన్స్, ఫోటోగ్రఫీ, స్టోరీ రైటింగ్, షార్ట్‌ఫిల్మ్ పోటీలను నిర్వహించారు. డ్యాన్స్ పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు ఆలపించిన పాటలు వినసొంపుగా ఉన్నాయి. కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా ఆదివారం రాత్రి వర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రఖ్యాత పాప్ సింగర్ అర్మాన్ మాలిక్ స్టేజి షో హెూరెత్తించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ ఆరోరా బహుమతులు అందజేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, అశోక్ నగర్ 2వలైను, డోర్ నెం: 5-79-20, కాపురస్తు రాలు చల్లా విజయ లక్ష్మి, W/o. శ్రీరామ్ @ శ్రీరామ మూర్తి గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు భర్త గారన్నూ, వారి సోదరుడున్నూ కలసి కొనుగోలు చేసి విక్రయ దస్తావేజు నెం: 3484/1968 యస్.ఆర్.ఓ. గుంటూరు గా రిజిస్టరు పొందిన చ.గ.155-2/3లు ఆస్తిని సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచూ మరణించినందున దర్మిలా వారి అనంతరము నా క్లయింటుకు సంక్రమించినది. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం: 3484/1968 యస్.ఆర్.ఓ. గుంటూరు ను ఒక బ్యాగులో పెట్టుకొని ది: 21-04-2023న, అశోక్ నగర్ నుండి ఆటోలో అరండల్ పేటకు పని నిమిత్తము వెళ్ళు సమయంలో సదరు దస్తావేజు గల బ్యాగ్ పోయినది. కావున ఎవరికైన సదరు దస్తావేజు దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు చేసిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యుల గుదురు.

బొప్పా శ్రీనివాసరావు, అడ్వకేట్,
యాగంటి గ్రాండ్ అపార్ట్ మెంట్, ఫ్లాట్ నెం: 407,
వసంతరాయపురం, గుంటూరు.
సెల్: 8885883388

దావా నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్ నెం: 2/ 2023

బిట్వీన్:
ఆలూరి విజయలక్ష్మి. - వాది
మరియు
యెద్దూరి ప్రతిమ. - ప్రతివాది

టు,
యెద్దురి ప్రతిమ, భర్త. అనిల్ బాబు, నివాసము ఫ్లాట్ నెం:1బి, మౌర్య రెసిడెన్సి, కరెంట్ ఆఫీస్ దగ్గర, పలకలూరి రోడ్డు, గుజ్జన గుండ్ల, గుంటూరు.

పై నెంబరు దావాని వాది తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు వంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:10-05-2023న ఉ.గం.10-30ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

వాయిదా తేది: 10-05-2023
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
భట్రాజు కృష్ణ కిషోర్, వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 98485 60714

దావా నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్ నెం: 3/ 2023

బిట్వీన్:
ఆలూరి విజయలక్ష్మి. - వాది
మరియు
యెద్దూరి ప్రతిమ. - ప్రతివాది

టు,
యెద్దురి ప్రతిమ, భర్త. అనిల్ బాబు, నివాసము ఫ్లాట్ నెం:1బి, మౌర్య రెసిడెన్సి, కరెంట్ ఆఫీస్ దగ్గర, పలకలూరి రోడ్డు, గుజ్జన గుండ్ల, గుంటూరు.

పై నెంబరు దావాని వాది తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు వంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:10-05-2023న ఉ.గం.10-30ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనవలయును. లేనియెడల మీ వరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

వాయిదా తేది: 10-05-2023
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
భట్రాజు కృష్ణ కిషోర్, వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 98485 60714

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, పెదకాకాని, కాపురస్తురాలు పుప్పాల సత్యనారాయణ, S/o. సూర్యనారాయణ గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునదేమనగా,

నా క్లయింటు ది: 17-04-2023న గుంటూరు డి.& సబ్.డి., పెదకాకాని గ్రామ డి.నెం: 171/3 య.0-30సెంట్లు మింజువలె చ.గ.128 లు ఖాళీ నివేశన స్థలము ఆస్తి యొక్క ఒరిజినల్ దస్తావేజు, దాని లింకు దస్తావేజు నెం:1902/1990 యస్. ఆర్. ఓ.గుంటూరు, మరియు దస్తావేజు నెం: 863/1970 యస్.ఆర్.ఓ.గుంటూరులు, మరికొన్ని డాక్యుమెంట్లును తీసుకోని పెదకాకాని బ్యాంకు పని నిమిత్తము వెళ్ళుచూ, పెదకాకాని సెంటరు నందు జిరాక్స్ తీసుకొని బ్యాంకుకు వెళ్ళి చూసుకొనగా పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు రెండు కనిపించలేదు.

ఆ చుట్టుపక్కల ఎంత వెతికిన దొరక లేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

కాజ భరద్వాజ, అడ్వకేట్,
గుంటూరు, సెల్: 94402 49490

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001
ఫోన్స్ : 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
విజయవాడ బ్రాంచ్ :పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నం.39-3-1, 2వ అంతస్తు, అంజనేయ జ్యువెల్లర్స్ పైన ఎంజి రోడ్డు, విజయవాడ-520010

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి/లు కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నిబంధన 8(1) అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible]

క్ర. సం.	లోన్ ఎకౌంట్ నెంబర్/బ్రాంచ్	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారు	డిమాండ్ నోటీస్ తేది	మొత్తం బాకీ	స్వాధీనం తేది	తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు
1	NHL/VJWD/1118/609120 & NHL/VJWD/1118/682826 B.O. Vijayawada	[illegible]	15/12/2022	15-12-2022 నాటికి రూ. 32,06,063.32 [illegible]	19-04-2023	[illegible]
2	HOU/VJWD/0321/876648 B.O. Vijayawada	[illegible]	17/01/2023	17-01-2023 నాటికి రూ. 1,49,70,650/- [illegible]	19-04-2023	[illegible]

ప్రదేశము : విజయవాడ, తేది : 19-04-2023 | సం/-అధీకృత అధికారి, (పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

శానంపూడి పంచాయతీకి పురస్కారం

విశాలాంధ్ర-శావల్యాపురం: జాతీయ పంచాయతీరాజ్ దినో త్సవం సందర్భంగా మండలం లోని శానంపూడి గ్రామ పంచాయతీకి జిల్లాస్థాయిలో అవార్డు లభించినట్లు మండల అభివృద్ధి అధికారి పేరుమీన సీతారామయ్య తెలిపారు. జిల్లా స్థాయిలో శానంపూడి పంచాయతీ స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల అయలులో ఉత్తమ పంచాయతీగా ఎంపిక కాగా సోమవారం కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా శానంపూడి సర్పంచ్ మొనపాటి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ముంద్రు మనోహర్ ఉత్తమ గ్రామ పురస్కారాన్ని అందుకున్నారని తెలిపారు.

ఏఎంజీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే లా విద్యార్థులను తమ సంస్థ లోని విద్యాసంస్థల ద్వారా తీర్చిదిద్దుతున్నట్లు ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి తెలిపారు. ఈ-అబ్బాస్ అకాడమి వారు రాష్ట్రస్థాయి నిర్వ హించిన సంవత్సరాంతపు పరీక్షల్లో ఏఎంజీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆరో తరగతికి చెందిన బి.సృజన మొదటి స్థానం ఏడోతరగతికి చెందిన, సీహెచ్.రాజేష్ రెండవ స్థానం, ఎనిమిదో తరతికి చెందిన భువనేశ్వర్ ప్రథమ స్థానం, తొమ్మిదో తరగతికి చెందిన స్రవంతి నాల్గవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం గుంటూరులో "రాష్ట్రస్థాయి అబ్బానోత్సవ్‌లో బహుమతులు అందజేశారు. సోమవారం ఏఎంజీ ప్రాంగణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ కె అరుణ్‌కుమార్ మహంతి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం పి మేరి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కృపాదానం పాల్గొన్నారు.

నూతన సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-దుర్గి: దుర్గి సర్పంచ్‌గా రాయపాటి మాణిక్యరావు, కంచర గుంట్ల సర్పంచ్‌గా బీర్నేడి మాణిక్యరావు నూతన సర్పంచ్‌లుగా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత ఎన్నికల సమయంలో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్రస్తుత సర్పంచ్‌లు సెలవులోకి వెళ్లారు. ప్రమాణ స్వీకారం మహోత్సవమునకు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెలి రామకృష్ణారెడ్డి సోమవారం విచ్చేశారు. నూతన సర్పంచ్‌లను ఎమ్మెల్యే, వైసీపీ నేతలు, బంధువర్గం అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. ఈకార్యక్రమంలో యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్, జడ్పీటీసీ. శెట్టిపల్లి యల్లమంద, పార్టీ మండల కన్వీనర్ ఉన్నం పెద్దబాయి, కపలవాయి సూర్యనారాయణ, చాట్ల రమేష్, యకటీల బుచ్చిబాబు, మాదాసు భిక్షమయ్య, బీర్నేడి చంద్రయ్య, కటకం రామ్మోహనరావు, కటకం కోటయ్య తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రెంటచింతలలో రాస్తారోకో...

విశాలాంధ్ర-రెంటచింతల: ఎమ్మార్పీఎస్ నేత జి శ్రీనివాసరా వును దూషించిన ఘటనలోని నిందితుడిపై కేసు నమోదు చేయాలని కోరుతూ సోమవారం రెంటచింతలలో రాస్తారోకో చేశారు. మాచర్ల-గుంటూరు రహదారిపై జరిగిన రాస్తారోకోతో పలు వాహనాలు నిలిచాయి. ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని నినాదాలు చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలను పోలీసు స్టేషన్‌కు తరలించారు. ట్రాఫిక్ క్లియర్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేత శ్రీనివాసరావు, సత్యానందం, నాగేశ్వరరావు, మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి 20 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-బొల్లాపల్లి: రేమిడీచర్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు జనసేన పార్టీలో చేరడం జరిగింది. జనసేన పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా కార్యదర్శి నిశ్శంకరరావు శ్రీనివాసరావు కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని, అందుకు ఈచేరికలే నిదర్శనమని అన్నారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం జనసేన పార్టీని ఆదరించాలని శ్రీనివాస్ అన్నారు. రానున్న రోజుల్లో వినుకొండ నియోజకవర్గంలో మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి మండల ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, ఈపూరు మండల అధ్యక్షులు పొనపాల నరసయ్యతో పాటు స్థానిక జనసైనికులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ: పెన్షనర్ల సంఘం జనరల్ బాడీ సమావేశం ఈనెల 27వ తేదీన జరగనుందని కే. కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక నరసరావుపేట రోడ్డులోని పెన్షనర్ల సంఘం కార్యాలయం నందు ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు పెన్షన్ల సంఘం జనరల్ బాడీ సమావేశం జరగనుందని ఈ సమావేశమునకు పలనాడు జిల్లా పెన్షనర్ల సంఘం నరసరావుపేట అధ్యక్షులు మానం. సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని పెన్షనర్ల సమస్యలపై అవగాహన కల్పించెదరని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గమును ఎన్నుకునేదరు. కనుక వినుకొండ నియోజకవర్గం లోని పెన్షనర్లందరూ ఈ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరారు. 2023 సంవత్సరమునకు ఇప్పటివరకు లైఫ్ సర్టిఫికెట్లు దాఖలు చేయని పెన్షనర్లు అందరూ 26/4/ 2023 తేదీలోపు స్థానిక సబ్ ట్రెజరీ ఆఫీస్ కార్యాలయము నందు దాఖలు చేసి రసీదును పొందవలసిందిగా తెలియజేశారు. ఈ విధముగా దాఖలు చేయని పెన్షన్లను నిలుపుదల చేసేదరని తెలియజేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నెంబర్ 7వ ఆర్థిక శాఖ 11/ 1 /2023 ప్రకారము పెన్షనర్లు అందరూ హెచ్. ఈ. ఆర్. బి యాప్ లో ఈ కేవైసీ చేసి వినుకొండ ఎస్.టి.ఓ వారికి సాధ్యమైనంత త్వరగా దాఖలు చేయవలసినదిగా తెలియజేశారు.

మోదీని సాగనంపండి.. దేశాన్ని కాపాడండి: మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: ప్రధాని మోదీని సాగనంపి దేశాన్ని కాపాడుదామని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక నిరంకుశ విధానాలపై 11వ రోజు జరిగిన ప్రచార యాత్రలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నా యని ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు వామపక్ష పార్టీల జాతీయ పిలుపుమేరకు వినుకొండ పట్టణం మండలంలో సిపిఐ, సిపిఎం నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల రైతాంగానికి రైతులు పండించిన పంటకు రెట్టింపు ఆదాయం వచ్చే విధంగా స్వామినాథన్ కమిటీ రిపోర్టులు అమలు చేస్తామని రైతు పండించిన పంటకి గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, పెరిగిన ధరలు వంద రోజుల్లో తగ్గిస్తామని, సంవత్సరా నికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, దేశంలో ఉన్న నల్లధనాన్ని వెలికి తీస్తామని, విదేశాల బ్యాంకులలో ఉన్న నల్ల డబ్బును తెచ్చి మన దేశంలో ఉన్న ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు వేస్తామని ప్రజలను నమ్మించి మోడీ చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా తిరుమల వెంకన్న సాక్షిగా ప్రమాణం చేసి మాట తప్పారని, ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి నిధులు వస్తాయని, పరిశ్రమలు వస్తాయని, ప్రజలపై పన్నుల భారాలు తగ్గుతాయని వేల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కానీ మోడీ అమిత్షాల నమ్మకద్రోహంతో నమ్మించి మోసం చేశారని దీనివల్ల రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదని ఉద్యోగాల కల్పనలో వెనుకబడిపోయిందని ఆర్థికంగా దివాలా తీసిందని అన్నారు. ఇంతవరకు రాజధాని నిర్మాణం జరగలేదని మోడీ వలలో పడి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసి ఆటలాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైతాంగం గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటలు కొనే నాథుడు లేక తీవ్రమైన సంక్షోభంలో వ్యవసాయం కూరుకుపోయిందని రైతన్నలు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు పాలవుతున్నారని ఆయన విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచిందే కాక సామాన్య ప్రజలు వాడుకునే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విడిచారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు కరెంటు చార్జీలు ఇంటి పన్ను నీటి పన్ను చెత్త పన్ను ఈ విధంగా పన్నుల భారాలు పెంచి పేద ప్రజల జీవనం దుర్భరం చేశారని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటకలో బిజెపి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎగువభద్ర ప్రాజెక్టుకు ఆమోదం తెలిపి జాతీయ హోదా కల్పించి 5300 కోట్ల రూపాయలు నిధులను కూడా కేటాయించింది దీని మూలంగా మన రాష్ట్రంలో శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీరు కూడా రాకుండా ఎండిపోయే పరిస్థితులు వస్తాయని దీనిని కనీసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యతిరేకించలేని స్థితిలో దిగజారుడు విధానం అవలంబిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి నయ వంచన చేస్తున్న బిజెపిని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రజలను చైతన్యవంతులను చేయుటకు సిపిఐ సిపిఎం వామపక్ష పార్టీలు ప్రచార భేరి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు ఉలవలపూడి రాము, సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని దేశానికి ప్రజ లకు పట్టెడన్నం పెట్టే రైతన్నను బిజెపి నయవంచనతో మోసం చేయాలని మూడు నల్ల చట్టాలను తెచ్చిందని దేశ రైతాంగం 500 రైతు సంఘాలు మొత్తం సంవత్సరం పాటు వీరోచిత పోరాటాలు చేసి బిజెపి నరేంద్ర మోడీ మెడలు వంచి అనివార్యంగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనుకకు తీసుకున్నారని వారన్నారు అలాగే రాష్ట్రంలో జీవో నెంబర్ ఒకటిని తెచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగా ప్రజాస్వామ్య వ్యతిరేక చట్టం ద్వారా ప్రజల నోళ్లు ప్రతిపక్షాల నోళ్లు నొక్కాలని చూస్తున్నారని దీనిని రాష్ట్ర ప్రజలందరూ వ్యతిరేకించారని అన్నారు. ఈ ప్రభుత్వాలు మరొకసారి అధికారంలోకి రాకుండా ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. మండల కార్యదర్శి బూదాల సాగర్, బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నబోయిన వెంకటేశ్వర్లు, నూజెండ్ల మండల కార్యదర్శి ఏ పవన్ కుమార్, ఆర్ వందనం పేరు పోగు మార్కు సోడాల సాంబయ్య మస్తాన్, మల్లికార్జున బాజీ బుజ్జి, సిపిఎం నాయకులు ముని వెంకటేశ్వర్లు, రంజాన్ బి, తిరుమల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకం

విశాలాంధ్ర-చిలక లూరిపేట: దేశంలో ప్రజా స్వామ్య మను గడ ప్రశ్నార్థకంగా మారిందని, దాన్ని కాపాడుకోవటానికి ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ తెలి పారు. మతోన్మాద బీజేపీని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో సీపీఐ, సీపీఎంల ప్రచారభేరి కార్యక్రమ ముగింపులో భాగంగా ఈ నెల 25వ తేదీ మంగళవారం సాయంత్రం కళామందిర్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభను విజయ వంతం చేయాలని కోరుతూ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు, సామాన్య ప్రజలకు అండగా ఉండడం పోయి వారిమీదే మోయలేనంత భారాలను మోపు తున్నారని, నిత్యావసర ధరలు, గ్యాస్ పెట్రో ధరలు పెరిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ నిరంకుశంగా అణచి వేస్తున్నారని ఆరోపించారు. నాడు అనేకమంది త్యాగధనులు బ్రిటిష్ వలస పాలనను ఎదిరించి తరిమి కొట్టి మనకు స్వాతంత్ర్యం తెచ్చారని, నేడు అదే స్వాతంత్ర్యం పెను ప్రమాదంలో పడిందన్నారు. దానిని కాపాడుకోడానికి మనం ఆనాటి జాతీయోద్యమ స్ఫూర్తితో మళ్ళీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని వివరించారు. 25వతేదీ సాయంత్రం 5గంటలకు కళామందిర్ సెంటర్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, పల్నాడు జల్లా సీపీఐ కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్ తదితరులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీపీఐ, సీపీఎం పట్టణ కార్యదర్శులు పేలూరి రామారావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, సీపీఐ, సీపీఎం నాయకులు సాతులూరిబాబు, ఆరాధ్యుల రామకృష్ణ, విల్సన్, బి భగత్‌సింగ్, చౌటుపల్లి నాగేశ్వరరావు, లలితకుమారి, శివలీల, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వేల్పూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రంతు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంపిపి మాట్లాడుతూ భారత దేశానికి పట్టు కొమ్మలు గ్రామాలేనని, అలాగే దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధి అని, స్థానిక స్వపరి పాలన వ్యవస్థ పంచాయతీ రాజ్ వ్యవస్థ అన్నారు. సొసైటి చైర్మన్ నాగులపాటి చెన్నయ్య మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ సిపి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం విశేష కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లింగా పున్నమ్మశ్రీనివాసరావు, వైయస్సార్ సిపి నాయకులు స్వర్ణాల వెంకట్రావు, తుమాటి కబ్బారావు, ముంద్రు రాఘవరావు, పంచాయతీ కార్యదర్శులు కోమటినేని అశోక్ చౌదరి, ఆళ్ళ యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-శావల్యాపురం: అద్దంకి బ్రాంచ్ కాలువలో ఆదివారం గల్లంతయిన విద్యార్థి మృత దేహం సోమవారం లభ్యమైనదని ఎస్సై గల్లా రవికృష్ణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ రూరల్ మండలంలోని ఏనుగుపాలేనికి తమలపాకుల సోనికుమార్(19) తన మిత్రులతో కలిసి ఆదివారం అద్దంకి బ్రాంచ్ కాలువలో చేపల వేటకు వెళ్లారు. ప్రమాదవశాత్తు సోనికుమార్ జారి కాలువలో పడ్డాడు, రక్షించేందుకు మరో విద్యార్థి దూకి ప్రయత్నించినప్పటికీ ఫలితం దొరకలేదు. నీటి ప్రవాహానికి విద్యార్థి కొట్టుకుపోయాడు. సోమవారం ఉదయం బాపట్ల జిల్లా అడవిపాలెం పవర్ ప్లాంట్ దగ్గరలోని లాకుల వద్ద శవం లభ్య మైనదని, మృతుడిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి శవ పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించామని, మృతుని తల్లి మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గల్లా రవికృష్ణ తెలిపారు.

వర్షాలకు దెబ్బతిన్న ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపి చర్లలో సోమవారం నరసరా వుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్య టించారు. స్థానిక శివాలయం కాలనీలో రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న ముక్కడాల నాగేశ్వరరావు ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షా లకు దెబ్బతిన్న బాధిత కుటుంబమును ప్రభుత్వం తప్పకుండా ఆదుకొంటుందని అన్నారు. అధైర్య పడనవసరములేదన్నారు. హౌసింగ్ స్కీమ్ కింద నూతనంగా ఇల్లు కట్టుకోవడానికి ఉత్తర్వులు జారీ చేస్తామని అన్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రు 15వేల రూపాయల నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, తహశీల్దార్ జి.అంకారావు,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, గ్రామ మాజీ సర్పంచ్ గెల్లి చినకోటిరెడ్డి, విఆర్‌ఓ పదాల సుబ్బారెడ్డి, వైసిపి మండల నాయకులు అన్నెం పున్నారెడ్డి, చపారపు సంజీవరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డి, గెల్లి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీలకు అవార్డులు

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం-2023 సందర్భంగా స్థానిక నరసరావుపేట కలెక్టరేట్లోని బిఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో రాష్ట్రస్థాయిలో పిల్లల స్నేహపూర్వక గ్రామపంచాయతీ అవార్డును పెదకూరపాడు మండలం కాశిపాడు పంచాయతీకి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అందజే శారు. అదే విధంగా జిల్లాస్థాయిలో పేదరికం లేని, మెరుగైన జీవనోపాదుల గ్రామ పంచాయతీగా ఈపూరు మండలం కొండ్రముట్ల, భద్రత కలిగిన గ్రామపంచాయతీ అవార్డును నాదెండ్ల మండలం ఎల్లపాడు పంచాయతీకి, నీటి సమృద్ధి కలిగిన గ్రామపంచాయతీ అవార్డును నాదెండ్ల మండలం తూబాడు పంచాయతీకి, మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీ అవార్డును పెదకూరపాడు మండలం చిన్న మక్కెన పంచాయతీకి, ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీ అవార్డును పిడుగురాళ్ల మండలం కోనంకి పంచాయతీకి సుపరిపాలన కలిగిన గ్రామపంచాయతీ అవార్డును పిడుగురాళ్ల మండలం పందిటి వారి పాలెం, పరిశుభ్రమైన, హరిత గ్రామపంచాయతీ అవార్డును రొంపిచర్ల మండలం వి రెడ్డిపాలెం పంచాయతీకి, స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాలు గల గ్రామపంచాయతీ అవార్డును శావల్యాపురం మండలం శానంపూడి పంచాయతీకి ఆయా సర్పంచ్లు అధికారులతో కలిపి అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం తదితరులు పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వైభవంగా గంగమ్మ తల్లి తిరునాళ్ల

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న గంగమ్మ తల్లి తిరునాళ్ల వేడుకలను గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. భక్తులు పాల్గొని అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు పొంగలి వండి అమ్మవారికి నైవేద్యం చెల్లించి, మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం సమయాన ఆలయ ప్రాంగ ణంలో ఇరు పార్టీల వారు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమా లను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, యువ నాయకులు గిరిబాబు, మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వైయస్సార్ సిపి, నాగులపాటి గాలిబాబు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు, యాదవ రాజులు, తెలుగు యువత అధ్వర్యంలో పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. ఎంపీపీ ముండ్లమూరి సుహాసినిఅనీల్ కుమార్, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నినాదం జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో సోమవారం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వినుకొండ నియోజకవర్గ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి శివయ్య స్తూపం సెంటర్ వరకు నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్ భారీ ర్యాలీ నిర్వహించగా, ఈ ర్యాలీలో పాల్గొని విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, అనంతరం సభను ఉద్దేశించి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ జగనన్న వసతి దీవెన విద్యా దీవెన వంటి పథకాలు నాడు నేడు కార్యక్రమంలో చేపడుతున్న విద్యాభివృద్ధి పథకాలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు మన సంక్షేమ పథకాలపై అధ్యయనం చేస్తున్నాయని ఎమ్మెల్యే బొల్లా అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్నే మా నమ్మకం. స్టిక్కర్లు నాలుగు కోట్ల మంది స్వాగతించారనీ అన్నారు. ఈ ర్యాలీలో వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా. నాయకులు ఎం రామ తులసి రెడ్డి. ఎంపీపీ పగడాల వెంకటరామిరెడ్డి. ఎం ఎస్ కే భాష. జడ్పిటిసి స్వేనామ్. మున్సిపల్ వైస్ చైర్మన్లు ఈ రాజేష్ కన్నా. గాబ్రియేలు. శ్రీను. పట్టణం మరియు ఐదు మండలాల ప్రజా ప్రతినిధులు. పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసిన చదలవాడ

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలో పలు ప్రజా సమస్యలపై నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా చదలవాడ మాట్లాడుతూ టీడీపీ హయాంలో పేదలకు అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే భోజనం పెట్టి ఆకలి తీర్చామన్నారు. కానీ నేడు వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు నిలిపేసి పేదల పొట్ట కొట్టిందని మండిపడ్డారు. పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో చెత్తా చెదారం, మురుగు నీరు పేరుకుపోయి దుర్వాసన వస్తోందని, దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శానిటైజేషన్ డ్రైవ్ పేరుతో రెండు రోజులు హడావుడి చేశారు తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టలేదన్నారు. ఈ ప్రాంతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి శానిటైజర్ చేయిస్తామని హామీ ఇచ్చినట్టు చదలవాడ తెలిపారు. అరెపల్లి గ్రామంలో ఏడాది క్రితం చంద్ర అనే విద్యార్థిని పాఠశాల యాజమాన్యం, పలువురు విద్యార్థులు కలిసి హత్య చేసి రైల్వే ట్రాక్ పై పడేశారని, మృతుని కుటుంబ సభ్యులకు తమకు న్యాయం చేయాలంటూ తన వద్దకు వచ్చారని తెలిపారు. దీని పై కూడా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశామని ఆయన అన్నారు. ఎస్.ఆర్.కే.టి కాలనీలో బుడుబుక్కల సామాజికవర్గానికి చెందిన 12 కుటుంబాలు కొన్నేళ్ల నుంచి నివాసం ఉంటున్నారు, కానీ వారు నివాసం ఉంటున్న స్థలాన్ని కొందరు ఆక్రమించి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు సమస్య పరిష్కరించటంతో పాటు వారు ఇళ్లు కట్టుకోవడానికి రుణం కూడా మంజూరు చేస్తామన్నారని చదలవాడ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి రామిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు, మీరావలి, మాబు, చింతిరాల బాలు, కొర్నేపాటి సంజీవరావు, చల్లగుండ్ల హరికృష్ణ, మాలెంపాటి గురు కృష్ణ, రమేష్ తదితరులు ఉన్నారు.

రైతుల సౌకర్యాలలో అలసత్వం వద్దు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలలో అలసత్వం వద్దని మిర్చియార్డ్ అధికారులకు యార్డ్ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి అదేశించారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా సుధాకర్ రెడ్డి యార్డ్‌లో కలియ తిరిగి పరామర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చి బస్తాలు తడవకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా మార్కెట్ యార్డు బయట ఉన్న మిర్చి బస్తాలను యార్డు లోపల సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులకు ఎటువంటి సహాయ, సహకారాలు కావాలన్నా తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. రైతులు తీసుకొచ్చిన మిర్చి బస్తాలలో ఏ ఒక్క బస్తా కూడా తడవడానికి వీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యార్డ్ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

పోలీస్ ప్రొవిజన్స్ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవర ణలో పోలీస్ సిబ్బందికి సబ్సిడీపై, నాణ్యమైన నిత్యవసర సరుకులను అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొవిజన్స్ స్టోర్‌ను జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సౌకర్యాలు లేమితో ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యార్థం ఈ స్టోర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే పోలీస్ సిబ్బంది కోసం క్యాంటీన్ ఏర్పాటు చేశామని అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన ప్రొవిజన్స్ స్టోర్ లో పోలీస్ సిబ్బందికి మాత్రమే నిత్యవసర సరుకులు అందజేస్తామన్నారు. ఏఎస్పి(ఏఆర్) రామచంద్రరాజు, డీఎస్పీలు విజయభాస్కరరావు, జయరాం ప్రసాద్, రవిచంద్ర, ఏఆర్, డిఎస్పి చిన్ని కృష్ణ, పలువురు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. అంతకుముందు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రవి శంకర్ రెడ్డి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని వహించి బాధితుల నుండి ఫిర్యాదులు సేకరించారు.

అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: జిల్లా కలెక్టర్ కార్యాలయం బిఆర్ అంబే ద్కర్ స్పందన హాల్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సుమారుగా 100మంది తమ అర్జీలను అధికారులకు అందజేశారు. వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు మండల ప్రత్యేక అధికారు లకు వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంకు వచ్చిన అజిదారులకు పల్నాడు జిల్లాకు సంబంధించిన ఐ.వెంకటరత్నం రుద్ర ఫౌండేషన్ వారు ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేశారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా చీకటిగల పాలెం

విశాలాంధ్ర-వినుకొండ రూరల్: మండలంలోని చీకటి గల పాలెం గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నికైనట్లు ఎంపీడీవో కె.ఎం నాథ్ తెలిపారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం వినుకొండ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ చీకటిగలపాలెం పంచాయితీ ఉత్తమ గ్రామపంచాయతీగా ప్రథమ స్థానంలో అవార్డు పొందడం జరిగిందని ప్రకటించారు. అలాగే చాట్రగడ్డ పాడు పంచాయతీ ద్వితీయ స్థానంలో ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు సాధించింది అన్నారు. చీకటి పాలెం గ్రామ సర్పంచ్ బొబ్బ విజయమ్మ కోటిరెడ్డి, చాటగడ్డ పాడు సర్పంచులకు ఎంపీడీవో, ఈవోఅండ్‌పిఆర్‌డి చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. గ్రామపంచాయతీలను శుభ్రంగా ఉంచడం, ప్రజలకు మౌలిక వసతులు కల్పన, సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రధానం చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకెంతో బాధ్యతను పెంచిందని, గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, చీకటి గల పాలెం పంచాయతీ సెక్రటరీ బి.ఏ.కే జిజానీ తదితరులు పాల్గొన్నారు.

చర్చి కూల్చడం దుర్మార్గం: పాస్టర్స్ సంఘం

విశాలాంధ్ర-మాచర్ల: తూర్పుగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ప్రార్థనలు జరుపుకుంటున్న చర్చిని అక్రమంగా ఈనెల 7న జెసిబి సహాయంతో కూల్చివేతకు నిరసనగా పల్నాడు ఫాస్టర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ చర్చి నుండి భారీ ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ బత్తుల వాణికి వినతి పత్రం అందజేశారు. అనం తరం పిఎఫ్ఐ ప్రెసిడెంట్ పులిగుజ్జు సురేష్, ఏఇ యల్సిబిషప్ చాట్ల ఐజయ్యరాజు, న్యూ జీసస్ పల్నాడు పాస్టర్స్ ఫెలోషిప్ మాజీ అధ్యక్షులు వేల్పుల దానియేలు, పాస్టర్స్ ఫెలోషిప్ లీగల్ అడ్వైజర్ పులిమెల రామారావు మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనానికి సౌభ్రాతృత్వానికి నాంది అని ఈ దేశంలో మత స్వతంత్రపు హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు అమలు కావడం లేదని అన్నారు. ఇప్ప టికీ దేశంలో క్రైస్తవులపై అనేక చోట్ల దాడులు, దౌర్జ న్యాలు, హత్యలు జరుగుతున్నాయని వాపోయారు. దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. గుడ్ ఫ్రైడే రోజున నూతిగుట్ట ప్రాంతంలో గత 13 ఏళ్లుగా ప్రార్థనలు జరుపుతున్న చర్చిని ఏ విధమైన ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వ అధికారులే దగ్గరుండి కూల్చివేసి నిర్వహిస్తున్న పాస్టర్ హేమ్ కుమార్ సంఘ విశ్వాసులను నడివీధిలో పడవేయడం దారుణం అన్నారు. దేశవ్యాప్తంగా చర్చిలు, పాస్టర్లు క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయని, మతకలహాలు సృష్టించి దాడులకు ఉసిగొలుపుతున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పాస్టర్లు జీసస్, కుక్క మూడి దయానంద్, వేల్పుల ఏసుదాసు, మాగులూరి రాంబాబు, ఆలేటి రాబర్ట్, ఎన్సిహెచ్ బాలరాజు, రాములు, టైటాస్, యాకోబు, అంబేద్కర్, నరసింహారావు, శ్యాంసన్, జోసెఫ్ కుమార్, బాలయ్య, గురవయ్య, మన్నెయ్య, ప్రభాకర్, సునీల్, కృపారావు, మార్క్, వెంకయ్య, ప్రభుదాస్, ప్రవీణ్, దానం, భాస్కరరావు, పేతురు, పవన్, జయమ్మ, స్టీఫెన్, ఆశీర్వాదం పాల్గొన్నారు.

ఎస్సై జీవీ చౌదరి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - కొరిశపాడు : కొరిశపాడు ఎస్ఐగా జీవి చౌదరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతులతో చట్ట పరిధిలో శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా ప్రజలు ఎప్పటికప్పుడు స్నేహపూరిత వాతావరణాన్ని గ్రామాల్లో కలిగి ఉండేలాగా ప్రయత్నిస్తూ సేవలందిస్తానని తెలిపారు. కొరిశపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై జీవి చౌదరికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

ఎస్ఐగా అనుక్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి ఎస్ఐగా అనుక్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు అక్రమ వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో సేవలందిస్తామని తెలిపారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు.

మేదరమెట్ల ఎస్సైగా పి.నాగశివారెడ్డి

విశాలాంధ్ర - కొరిశపాడు : కొరిశపాడు మండలం మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా పి.నాగశివారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల విషయంలో మేదరమెట్ల గ్రామ పరిధిలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చి సత్వరం సామరస్యపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవచ్చని ప్రజలను కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో ప్రజలు సహకరించాలని చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు.

అర్జీలు తక్షణం పరిష్కరించాలి

విశాలాంధ్ర - రేపల్లే : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి జగన్నాధం పార్థసారథి అధికారులను ఆదేశించారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 9 అర్జీలు అందాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే గొప్ప వేదిక స్పందన అన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు వెంటనే పంపిస్తామన్నారు. అధికారులు చిత్తశుద్ధితో సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని సూచించారు.

తమ్మవరంలో పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని తమ్మవరంలో సోమవారం గ్రామ సర్పంచి రామిరెడ్డి శివ నాగేంద్ర ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు పాలన సౌలభ్యం మేరకు 2010 ఏప్రిల్ 24న చట్టం చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువచేసేలా రూపొందించారన్నారు. గ్రామంలోని వ్యవసాయ మహిళ శ్రామిక కర్షక పెద్దలకు సర్పంచ్ చేతుల మీదుగా సన్మానం చేసి పండ్లను అందించారు. ఎంపీటీసీ పాణ్యం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లోని అర్హత పొందిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే విధానం ప్రజలకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని తమ్మవరం సచివాలయ సెక్రెటరీ కాలే విజయ్ ఏర్పాటు చేయగా గ్రామ నాయకులు వీరాంజనేయులు, పోతుల వెంకటస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - వేటపాలెం : సెయింట్ అన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ జాతీయ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాతీయ సేవా విభాగం వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు చల్లారెడ్డిపాలెంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకుడు డాక్టర్ మోయిదా వేణుగోపాలరావు తెలిపారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో వచ్చిన రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి. బ్యూలా రాణి, ఆరోగ్య కార్యకర్తలు బిపి షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలనుపై శిబిరానికి వచ్చిన వారికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగము ప్రోగ్రాం కన్వీనర్ డి. జ్యోతి స్వరూప్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావు కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : మండల కేంద్రమైన బల్లికురవ గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన ఆవుల నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. నాగేశ్వరరావు మృదేహాన్ని బల్లికురవ మండల కన్వీనర్, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించాడు. అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈయన వెంట మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, మహాలక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

వైసీపీ పాలనలో ప్రజలు సంతృప్తి

విశాలాంధ్ర - కర్లపాలెం : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారాలను అందజేశారు. మండలంలోని కర్లపాలెం, పేరలిపాడు, దమ్మన్నవారిపాలెం,ఎత్రావారిపాలెం, పెదగోళ్లపాలెం, నాగరాజుపాలెం, తుమ్మలపల్లి, గణపవరం ,యాజలి గ్రామ సర్పంచ్ ,కార్యదర్శులకు ఉత్తమ పంచాయతీ పురస్కారాలకు 27 విభాగాలలో ప్రశంసా పత్రాలను ఎంపీపీ యారం వనజ, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,ఎంపీడీఓ దాసరి రాంబాబులు అందజేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర - కర్లపాలెం : జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం కర్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ నక్కా లలితకుమారి, కార్యదర్శి ఎం శ్రీనివాసరావులు పంచాయితీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల హక్కులు హరిస్తున్న మోదీని గద్దె దింపుదాం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

పట్టణంలో జోరుగా ప్రచార భేరీ

విశాలాంధ్ర - బాపట్ల : బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశ ప్రజల హక్కులను హరించటమే కాక ధరల భారాన్ని మోపుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి తెలిపారు. బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో బాపట్లలో సోమవారం ప్రచార బేరి నిర్వహించారు. బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ నుండి జమ్ముల పాలెం ఫ్లైఓవర్ దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం మీదగా బావున్నారాయన స్వామి దేవాలయం వరకు ర్యాలీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కేంద్రంలో అధికార ఉన్న మోదీ ప్రభుత్వం రాష్ట్ర హక్కులను హరించటంమే కాక ప్రజల నుంచి భారీగా పన్నులు వేసి కోట్ల రూపాయలు దోచుకుంటుందన్నారు. గతంలో 450 ఉన్న వంట గ్యాస్ ఇప్పుడు 1200కు చేరుకోవటం చూశామన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్న పెట్రోల్ డీజల్ ధరలు దేశంలో మాత్రం తగ్గక పోగా పెరుగుతున్నాయన్నారు. హిందుజా ప్రవేటు కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం 800 కోట్ల రూపాయలు విద్యుత్తు నియంత్రణా మండలి మాటను కూడా వినకుండా ఇచ్చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సాగిలపడి రాష్ట్ర ప్రయోజనాలు మరిచి రాష్ట్రంలోని పోర్టులను కేంద్రానికి అప్పజెప్పారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాద శక్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేంద్రంలో మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సామాన్య ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందన్నారు. రైతులు కార్మికులు యువకులు అన్ని వర్గాలను మోసం చేశారని దేశ ప్రజలంతా మోదీపాలనపై విరక్తి చెందారని చెప్పారు. నరేంద్ర మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పి పేదలపై పెనుబారాన్ని మోపుతుందన్నారు. ప్రజల ఉమ్మడి ఆస్తి అయిన ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు అప్పగిస్తున్నారన్నారు. గోరక్షణ పేరుతో దేశంలో నిత్యం మైనార్టీలను దళితులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వారిపై ప్రశ్నించే వారిపై రాజ్యాంగ వ్యవస్థలను ఉసిగొల్పి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ జిల్లా నాయకులకు జేబీ శ్రీధర్ మాట్లాడుతూ దేశానికి మోడీ చీడ పట్టి దేశాన్ని హరించుకుపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు అని చెప్పిన ప్రభుత్వం నేడు ఎక్కడా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సీఎం జగన్ రాష్ట్ర ప్రజలను తాకట్టు పెడుతున్నారని విశాఖ ఉక్కు కేంద్ర ప్రభుత్వం ప్రవేటుపరం చేస్తున్న టీడీపీ జనసేన కూడా మౌనంగా ఉంటున్నాయన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, సీపీఐ జిల్లా నాయ కులు మామిడిబత్తుల అశోక్,పమిడిబోయిన రామాజంనేయులు, శ్రీను, వెంకటేష్,సీపీఎం జిల్లా నాయకులు కృష్ణమోహన్, కోటేశ్వరరావు మాస్టారు, ఆర్యా, కిరణ్ తదితరులున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణలో వైసీపీకే ప్రజల మద్దత్తు: కోన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా వైసీపీపై ప్రజాభిప్రాయ సేకరణలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వడం హర్షించదగిన విషయమని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పేర్కొన్నారు. సోమవారం శాసనసభ్యుల నివాసం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు అంశాలపై కోన రఘుపతి విశ్లేషించారు. ఐప్యాక్ సర్వేలు, జగనన్నే మా నమ్మకం సర్వేలు వైసీపీకే అనుకూలంగా రావడంపై ప్రతిపక్షాలు ఆరోపణ చేయడంలో వాస్తవం లేదన్నారు. ప్రతిపక్షానికి ప్రశ్నించే అర్హత లేదని కోన రఘుపతి ప్రతిపక్ష పార్టీల తీరుపై మండిపడ్డారు. అలాగే బాపట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఫ్లెక్సీల వివాదంపై శానిటరీ ఇన్స్పెక్టర్ కొండయ్య చేసిన వ్యాఖ్యలకు శాసనసభ్యులుగా నాకు ఎటువంటి సంబంధం లేదని కోన రఘుపతి తెలిపారు. అంబేద్కర్ ఫ్లెక్సీల విషయంలో ఎవరన్నారు వారిని అడుక్కోండి, లేదంటే మున్సిపల్ కమిషన్ కనుక్కోండి అంతేకానీ ప్రతి ఒక్కరి మాటలకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదని కోన రఘుపతి తెలిపారు. మార్కెట్ యార్డు ఏర్పడిన నాటి నుండి ఎస్సీలకు ఒక్కసారి కూడా చైర్మన్, వైస్ చైర్మన్ పోస్టులు దక్కకపోవడంపై నాయకులు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. పద్ధతిలో దళితులకు సుస్థిర స్థానం దక్కుతుందని సూచించారు. అలాగే పార్టీ పదవులపై ప్రత్యేకమైనటువంటి నోట్ రావాల్సి ఉన్నందున పదవులను హోల్డ్‌లో ఉన్నట్లు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో సహకరించిన ప్రజలందరకు, పనిచేసిన నాయకులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోకి వీర రాఘవరెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ గవిని కృష్ణమూర్తి, వడ్డిముక్కల డేవిడ్, సముద్రాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

తాగునీటి చెరువు కలుషితంపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : కర్లపాలెం పంచాయితీకి సంబంధించిన తాగునీటి చెరువు పక్కన డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను వేసి నీటిని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు, రైతులు కలెక్టర్ రంజిత్‌బాషాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన ఉన్న డంపింగ్ యార్డులోని చెత్తను తీసుకుని వచ్చి 12 గ్రామాలకు చెందిన పోలాలకు సాగునీరు అందించే కాలువ పక్కన వేస్తున్నారని తెలిపారు. కర్లపాలెం డంపింగ్ యార్డ్‌కి సంబంధించిన వివరాలతో పత్రం కలెక్టర్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీన చెత్తను పోలాల్లో వేయోద్దని స్పందనలో పిర్యాదు చేస్తే రైతులను విచారించి చెత్తను వేయరని తెలిపి నేడు రాత్రులు చెత్తను తరలిస్తున్నారని తెలిపారు. రాత్రులు చెత్తను తరలిస్తున్న వారిని ప్రశ్నిస్తే మాకు అనుమతులు ఉన్నాయని మేము తరలిస్తామని బెదిరింపులకు దిగుతున్నారని తెలిపారు. 12 గ్రామాలకు చెందిన రైతుల పోలాలలు నష్టపోకుండా తాగునీరు కలుషితంగా మారకుండా చూడాలని వేడుకున్నారు. పిర్యాదు చేసిన వారిలో పిట్టు కాసులరెడ్డి, ఆట్ల చలమారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాహెబ్ తదితరులున్నారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసాపత్రాలు

విశాలాంధ్ర-అద్దంకి : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక రహదారుల అతిథిగృహంలో మండలంలోని గ్రామ పంచాయతీలలో ఉత్తమ సేవలు అందించిన పంచాయతీ కార్యదర్శులకు శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ప్రశంశాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడివో ప్రత్యుద్మకుమార్ పాల్గొన్నారు.

అర్జీలు పునరావృత్తం కాకుండా పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : స్పందన అర్జీలు పునరావృత్తం కాకుండా సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమాన్ని 46 మంది వారి సమస్యలు పరిష్కారం కోసం ఎస్పీకి అర్జీలు అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నిర్దిష్ట గడువులోగా ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు నిర్దిత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి జి.లక్ష్మయ్య , స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థతోనే సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-కొల్లూరు: స్థానిక సమస్యల పరిష్కారం పంచాయతీరాజ్ వ్యవస్థ తోనే సాధ్యమవుతుందని ఎంపీడీవో ఐ సత్యనారాయణ తెలిపారు. సోమవారం 2022-2023 పంచాయతీ సిబ్బందికి ఉత్తమ పురస్కారాలు అందజేశారు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పలు రకాల సేవలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 విభాగాలలో అవార్డులను సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈవోపీఆర్డి రవి వైఎస్ఆర్సిపి నాయకులు కమ్మెల సాంబశివరావు వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు,

మొక్కజొన్న పంటను పరిశీలించిన చైతన్య

విశాలాంధ్ర - బల్లికురవ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఆదివారం అంబడిపూడి గ్రామ పంచాయతీ పరిధిలో కాలిపోయిన 15 ఎకరాల మొక్కజొన్న పంటను శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులను ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని అధైర్యపడవద్దన్నారు. పంట నష్టం అంచనా,నష్టపోయిన రైతులు వివరాలను నమోదు చేయాలని అధికారులు సూచించారు. ఈయన వెంట సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య మండల వ్యవసాయ అధికారి ఎస్విపి కుమారి రైతులు ఉన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - బల్లికురవ : జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థానిక సంస్థలైన పంచాయతీరాజ్ ద్వారా సుసాధ్యమైందని ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య అన్నారు. సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెటూర్లే దేశానికి పట్టుకొమ్మలు అని అలాంటి గ్రామీణ ప్రాంతాలలో సకల మౌలిక వసతులు కల్పన పచ్చదనం పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన నిలయాలుగా ఉండే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు,ఈఓపిఆర్డి సీతామాలక్ష్మి,హౌసింగ్ ఏఈ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలనలో ప్రజలు వందశాతం సంతృప్తి

విశాలాంధ్ర - చీరాల : దేశంలో అతికొద్ది కాలంలో రాష్ట్రంలోని కోటి కుటుంబాల ప్రజలను సందర్శించడం, ప్రజలు ప్రభుత్వం పట్ల వందశాతం సంతృప్తి వ్యక్తం చేయడం దేశంలోనే తొలిసారని చీరాల వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. జగనన్న మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వే సందర్భంగా చీరాల నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ సోమవారం రామకృష్ణాపురంలోని క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 7న జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభించామని ప్రభుత్వం పట్ల ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారో జనాభిప్రాయా సేకరణ చేయడం జరిగిందన్నారు. గడప గడపకు తిరిగేటప్పుడు నాయకులను అధికారులను కలుపుకుని ప్రజలు ఏమైనా సమస్యలు తెలిపితే సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మునిసిపల్ కౌన్సెల్లర్లు కీర్తి వెంకటరావు,మల్లెల లలిత,యానది రావు,జగదీష్,నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. రోడ్డు భద్రత జిల్లాస్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్స్‌గా గుర్తించి తక్షణమే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. అద్దంకి, వేటపాలెం, చీరాల, వేమూరు ప్రాంతాలలో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా ప్రధాన రహదారులపై 50 బ్లాక్ స్పాట్స్ గుర్తించామని ఆ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి పోలీసు, రవాణా, అనుబంధ శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నియంత్రించడమే కమిటీల బాధ్యతగా వివరించారు. 2022 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 645 ప్రమాదాలు జరుగ్గా, 2023లో ఇప్పటి వరకు 118 ప్రమాదాలు నమోదయ్యాయన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించాలని ఆదేశించారు. జిల్లాలో సుదూర ప్రాంతం జాతీయ రహదారి ఉండగా ఎన్.హెచ్.ఎ. అధికారులు ఎందుకు నిర్మించలేదని నిలదీశారు. బాపట్లకు ఏడు కిలోమీటర్ల దూరంలో ఒకటి ఏర్పాటు చేస్తున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ వాహనాలను కాలం చెల్లినవిగా పరిగణించి తక్షణమే నిలుపదల చేయాలన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో రహదారుల విస్తరణ వేగంగా చేపట్టాలన్నారు. ప్రమాదాలు జరగకుండా సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. జిల్లాలో నమోదైన ప్రమాదాలు, వాటి పర్యవసానం, క్షత గాత్రు లకు అందించిన సేవలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఏ.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఎస్ విజయమ్మ, అనుబంధశాఖల అధికారులు, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తుంటే ఏం చేస్తున్నారు?

అవినీతి అక్రమాలపై దూకుడు పెంచిన ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : ప్రభుత్వ భూములు ఆక్రమణలు చేస్తుంటే కాపాడాల్సిన అధికారులు ఏమి చేస్తున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తహశీల్దార్ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమీషనర్ రవి కుమార్‌ను ప్రశ్నల వర్షం కురిపించారు.సింగరకొండ వద్ద అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ళను,అక్రమంగా గ్రావెల్ తవ్వి స్థిరాస్థి వెంచర్లకు తోలడంతో గుండుగా మారిన అద్దంకి కొండను, ఉత్తర అద్దంకిలో రైతుల పొలాలకు దారిగా ఉన్న లంబాడి డొంకను అక్రమించి చదును చేసి ప్లాట్లుగా వేసిన స్థలాన్ని ఎమ్మెల్యే రవికుమార్ సోమవారం రైతులతో కలసి పరిశీలించారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అద్దంకిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తహశీల్దార్ సుబ్బారెడ్డి,కమీషనర్ తేళ్ళ రవికుమార్‌ను ప్రశ్నల వర్షం కురిపించారు. ఈసందర్భంగా అధికారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతి అక్రమాలు జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ భూములు, డొంకలు,రైతుల పొలాలకు వెళ్ళే దారులు అక్రమించి ప్లాట్లు వేసి అమ్మకాలు చేస్తుంటే ఏమి చేస్తున్నారని అధికారులను నిల దీశారు. అద్దంకిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తాను గ్రీన్ ట్రిబ్యునల్‌ను తొక్కితే మీపరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి, అధికారులకు నష్టం జరగకూడదనే ఆలోచిస్తున్నా ఇక మిమ్మల్ని ఉపేక్షించేదిలేదు ఇప్పటికైనా అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ స్థలాలను,అద్దంకి కొండను అవినీతి పరుల నుంచి కాపాడండని అధికారులకు ఎమ్మెల్యే రవికుమార్ సూచించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పెద్ద భారీ సంఖ్యలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్ర రాష్ట్రంలో అక్రమ ఇసుక త్రవ్వకాలపై చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాకు, ఎస్పీ వకుల్‌జిందాల్‌కు జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఇసుక త్రవ్వకాలు పర్యావరణానికి హాని కలిగేలా జరుగుతున్నాయని వెంటనే నిలుపుదల చేయాలని గత నెల 23వ తేదీన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిందన్నారు. కొత్తగా పర్యావరణ అనుమతులు తీసుకోవాలని అప్పటివరకు ఇసుక త్రవ్వకాలు జరపకూడదని రూ. 18 కోట్లు జరిమానా విధిస్తూ తీర్పు జారీ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ అధికార పార్టీ నాయకులు కొందరు అధికారులు అండదండలతో ఇష్టారాజ్యంగా ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారని జయపే అనే ఒక డొల్ల కంపెనీని అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఇసుక త్రవ్వకాల కోసం కొంత డబ్బుని ముఖ్యమంత్రికి చెల్లించే విధంగా ఒప్పందం చేసుకొని ఇష్టానుసారంగా నదికి అడ్డంగా రహదారులు నిర్మించి ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారని తెలిపారు. దీనివలన పర్యావరణానికి హాని కలగడమే కాకుండా చాలామంది ప్రాణాలు పోవడానికి కారణం అవుతుందన్నారు. ఇటీవల కాలంలో 15 రోజుల్లోపు పెదకూరపాడు నియోజకవర్గంలో ముగ్గురు, కొల్లిపర మండలంలో ఒకరు ఇసుక త్రవ్వకాల వల్ల ఏర్పడిన ఆగాదాలలో పడి చనిపోయారని తెలిపారు. జిల్లాలో ఎన్.జి.టి ఆర్డర్‌ని అమలు చేయాలని లేనిపక్షంలో బాపట్ల జిల్లాలో జనసేన పార్టీ నుండి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రేపల్లె నియోజకవర్గ నాయకులు గల్లా చందు, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి మత్తి భాస్కరరావు,సోమరౌతు అనూరాధ సంయుక్త కార్యదర్శి చందోలు ప్రసాద్, కర్లపాలెం మండలం అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, రేపల్లె టౌన్ అధ్యక్షులు మహేష్, నగరం మండల అధ్యక్షులు గోపరాజు ఉదయ్‌కృష్ణ, కారుమూరి అంజనేష్, కత్తి నాగలక్ష్మి, బాపట్ల జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు మాడసాని బాలాజీ పాల్గొన్నారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బల్లికురవ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట కాలిపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని అంబడిపూడి గ్రామ పరిధిలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన మొక్కజొన్న పంటను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ ఆరుగాలం రైతన్న కష్టపడి పండించిన పంట చేతికందే సమయానికి ఇలా జరగటంపై ఆయన విచారం వ్యక్తం చేశారు.గత నెలలో కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోగా ఇప్పుడు విద్యుత్ ప్రమాదంలో పంట కాలిపోవడం,లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటల కోత కోసేందుకు సిద్ధమైన తరుణంలో అగ్గిపాలు కావడం బాధాకరమన్నారు. పంట నష్టంపై మండల వ్యవసాయ శాఖ అధికారులును వివరణ అడగగా ఎలాంటి నష్టపరిహారం వర్తించదని చెప్పడంపై ఆయన అసంతృప్తి చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని చెప్పి నాలుగు బడ్జెట్లో ప్రవేశపెట్టినప్పటికీ ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై ఆయన ఆగ్రహ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్ భాషతో చార్వాణిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా కాలిపోయిందని,తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటను పరిశీలించి ప్రకృతి విపత్తుల కింద 70 వేల రూపాయల పంట నష్టపరిహారం అందించాలని రైతన్నలను ఆదుకోవాలనికోరారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇబ్రాయిల్, మండల తెలుగు యువత దూళిపాళ్ల హనుమంత రావు, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సుబ్బారావు తదితరులు ఉన్నారు.

అకాల వర్షాలు.. అన్నదాతలు ఆందోళన

లంక గ్రామాల్లో కల్లాల్లోనే పసుపు
మాగాణి భూముల్లో మొక్కజొన్న

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలో సోమవారం కురిసిన అకాల వర్షంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురవడంతో రైతులు పంట పొలాలవైపు పరుగులు తీశారు. సోమవాంర ఉదయం ఎండ రావడంతో వర్షం పోయిందిలే అనుకుని ఆనంద పడుతున్న రైతాగాన్నికి మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై చల్లటి గాలులతో పాటు కురిసిన వర్షం ఆందోళనకు గురిచేసింది. మాగాణి, మెట్ట భూముల్లో పసుపు, మొక్కజొన్న పంటలను సాగు చేసిన రైతాంగాన్ని వాతావరణంలో మార్పులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి వస్తున్న తరుణలో కురుస్తున్న అకాల వర్షాలకు పంట ఉత్పత్తులను నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. రబి సీజన్ పురస్కరించుకుని మాగాణి భూముల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట కోత దశకు చేరుకుందని కండేల రూపంలో పంట పొలాల్లోనే ఉందని పలు గ్రామాల్లో మొక్కజొన్న గింజలు ఆరబోసి ఉన్నాయని వర్షాలకు గింజలు తడిస్తే పంగస్స్ వచ్చి కొనేనాధుడే ఉండరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి కండెలపై కప్పి పట్టాలపైకి వర్షపు నీరు చేరింది. లంక గ్రామాల్లో సాగు చేసిన పసుపు పంట కల్లాల్లోనే ఉందని పసుపు కొమ్ముల తడవడం ఎచవలన రంగు మారి అంతంత మాత్రంగా ఉన్న ధర కూడ పడిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు బ్రిడ్జ్ కోర్స్

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెం పరిసర ప్రాంత గ్రామాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు బ్రిడ్జు కోర్స్‌ను ప్రారంభిస్తున్నట్లు చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ పేర్కొన్నారు. బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో సోమవారం బ్రిడ్జి కోర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ వేటపాలెం పరిసర ప్రాంతాలలో శతాబ్ది కాలానికి పైగా విద్యా సుగంధాలను వెదజల్లుతూ ఎందరో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించిన ఘనత బాపయ్య కళాశాలకు దక్కిందన్నారు. ఈ కళాశాలలో ఎందరో విద్యార్థుల జీవితాలు ఉన్నతంగా తీర్చిదిద్దుకున్నారని తెలిపారు. 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్‌కి వెళ్లే విద్యార్థులకు కావలసిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందించటంతో పాటు వారు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను చేరుకొనే విధంగా ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మున్సిపల్ సత్రం మల్లేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి సిహెచ్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.